
కోయిల్‌కొండలో..


జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్


మిడ్జిల్‌లో..


మహమ్మదాబాద్‌లో..

మువ్వన్నెల రెపరెపలు


జెండా వందనం చేస్తున్న అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్

సాక్షినెట్‌వర్క్: జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. డీవైఎస్‌ఓ ఎస్.శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సూపరింటిండెంట్ రాజగోపాల్ రెడ్డి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని కొత్త కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ జి.రవినాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అడిషనల్ కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, డీఆర్‌ఓ కేవీవీ రవికుమార్, ఆర్‌డీఓ అనిల్ కుమార్, కలెక్టరేట్ ఏఓ శంకర్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్, మెప్మా కార్యాలయంపై పీడీ ఎంకేవి అలీ జాతీయ జెండా ఆవిష్కరించారు.

- ఆర్టీసీ రీజినల్ కార్యాలయంలో ఆర్‌ఎం శ్రీదేవి, డిపో ఆవరణలో వేడుకల్లో డీఎం సుజాత, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. మున్సిపల్ లైసెన్స్‌డ్ సర్వేయర్స్, ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకల్లో ఉపాధ్యక్షుడు పీర్ మహ్మద్ సాధిక్, ఈశ్వరయ్య, శ్రవణ్, శంకర్, శివకుమార్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు. మిస్బావుల్ ఖురాన్ మదర్సాలో అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా, ముజఫర్, అబ్దుల్ ఖదీర్ పాల్గొన్నారు.
- పాలమూరు యూనివర్సిటీలో వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ గిరిజ, ఓఎస్డీ మధుసూదన్‌రెడ్డి, కంట్రోలర్ రాజ్‌కుమార్, కుమారస్వామి, బషీర్‌అహ్మద్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో చైర్‌పర్సన్ ఇన్‌చార్జ్, అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీజేపీ కార్యాలయంలో వేడుకల్లో డీకే అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు ఏపీ జితేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ద్విచక్ర వాహన ర్యాలీని డీకే అరుణ, జితేందర్‌రెడ్డి ప్రారంభించారు. శాంతకుమార్, ఏపీ మిథున్‌రెడ్డి, పద్మజారెడ్డి, బాలరాజు, జయశ్రీ పాల్గొన్నారు.
- మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ న్యూటౌన్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. డీసీసీబీ వైస్ చైర్మన్ కె.వెంకటయ్య పాల్గొన్నారు.
- జడ్చర్లలో ఆయా చోట్ల నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్, తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకట్‌ప్రసాద్, ఎంఈఓ మంజులాదేవి పాల్గొన్నారు. మిడ్జిల్‌లో ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ, తహసీల్దార్ రాజునాయక్ పాల్గొన్నారు. కోయిల్‌కొండలో తహసీల్దార్ భరత్‌గౌడ్, ఎంపీడీఓ జయరాములు, వ్యవసాయాధికారి రాంపాల్ పాల్గొన్నారు.
- మహబూబ్‌నగర్ రూరల్ పరిధిలో ఎంపీడీఓ జ్యోతి, అర్బన్ తహసీల్దార్ రాధాకృష్ణ, రూరల్ తహసీల్దార్ సుందర్‌రాజ్‌లు, ఎంపీపీ సుధాశ్రీ, జెడ్పీటీసీ పి.వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు. టీఎన్‌జీఓ కార్యాలయంపై జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యదర్శి చంద్రనాయక్, కృష్ణమోహన్, , శ్యాంసుందర్‌రెడ్డి,కాంత్రికుమార్, కృష్ణకుమార్ బాల్‌కిషన్, పరమేశ్వర్ పాల్గొన్నారు.
- హన్వాడలో తహసీల్దార్ కిష్త్యనాయక్, ఎంపీడీఓ ధనుంజయగౌడ్, ఎంపీపీ బాల్‌రాజు పాల్గొన్నారు. మహమ్మదాబాద్‌లో తహసీల్దార్ యేసయ్య తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.
- అల్ మదీనా కళాశాలలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- అడ్డాకుల, మూసాపేట మండలాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.
- చిన్నచింతకుంటలో తహసీల్దార్ సి.కృష్ణయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐ శేఖర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.
- బాలానగర్ లో ఎస్‌ఐ శ్రీనివాసులు, ఎంపీడీఓ కృష్ణారావు, ఏపీఎం రాజశేఖర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- నవాబుపేటలో తహసీల్దార్ మల్లికార్జున్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, ఎంపీపీ అనంతయ్య, మండల వ్యవసాయ అధికారి కృష్ణకిషోర్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.
- రాజాపూర్ లో ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ కొప్పురిబచ్చిరెడ్డి, తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.
- గండేడ్‌లో ఎంపీపీ మాధవి, తహసీల్దార్ నాగలక్ష్మి, ఎంఈఓ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. భూత్పూర్‌లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నజీబ్, తహసీల్దార్ రాజు, ఎస్‌ఐ శ్రీనివాసులు, సీఐ రామకృష్ణ, ఎంపీడీఓ మున్ని తదితరులు పాల్గొన్నారు.
- దేవరకద్రలో ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీపీ రమాదేవి, ఎస్‌ఐ వెంకటేశ్, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


బాలానగర్‌లో..


నవాబుపేటలో..


కోడూరులో..


జిల్లాకేంద్రంలో బీఎస్ఎన్ఎల్ భవన్ వద్ద..


మౌంట్‌బాసిల్ పాఠశాలలో జెండా వందనం చేస్తున్న విద్యార్థులు


పీయూలో..


చిన్నచింతకుంటలో..


జిల్లాకేంద్రంలోని ఆర్ఎం కార్యాలయంలో వేడుకలు


టీఎన్జీఓ కార్యాలయంలో


జిల్లాకేంద్రంలో వేడుకల్లో బీజేపీ నేతలు


దేవరకద్రలో..

క్లుప్తంగా

నేడు విద్యుత్ అంతరాయం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పట్టణంలో 33 కేవీ మరమ్మతు కారణంగా పట్టణంలో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని టౌన్ 3 ఏఈ భగవంతయ్య శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మహేశ్వరి టాకీస్, శ్రీనివాస్‌కాలనీ, పద్మావతికాలనీ, లక్ష్మీనగర్‌కాలనీ, వెంకటేశ్వరకాలనీ, మర్లు, టీచర్స్ కాలనీ, షాసాబ్‌గుట్ట, బీకే రెడ్డి కాలనీ, న్యూటౌన్, మెట్టుగడ్డ, అరబ్‌గల్లీ, మెట్టుగడ్డ నుంచి న్యూటౌన్ మెయిన్‌రోడ్డు, ప్రేమ్‌నగర్, బాయమ్మతోట, సద్దల్‌గుండు, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి 11 గంటల దాక విద్యుత్ కోత ఉంటుందని తెలిపారు. దీంతో పాటు వీరన్నపేట్, కొత్త గంజ్, నవాబ్‌పేట్ రోడ్డు, కోస్గీరోడ్డు, బోయపల్లిగేట్, రైల్వేస్టేషన్‌రోడ్డు, తెలంగాణ చౌరస్తా, ఎర్రసత్యంచౌరస్తా, స్టేడియం గ్రౌండ్, ఏరియాల్లో ఉదయం 7 గంటల నుంచి 11 గంటల దాక విద్యుత్ ఉండదని టౌన్ 2 ఏఈ ఆదిత్య తెలిపారు.

రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేత

స్టేషన్ మహబూబ్‌నగర్: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఈనెల 3న తన జన్మదినాన్ని పురస్కరించుకొని క్యాంప్ కార్యాలయంలో రక్తదానం చేసిన యువకులకు శుక్రవారం పాలమూరు బ్లడ్‌బ్యాంక్ జారీ చేసిన సర్టిఫికెట్లను అందజేశారు. రక్తదానం గొప్పదన్నారు. ప్రవీణ్‌కుమార్, రాజు, మల్లు నర్సింహారెడ్డి, ఛత్రపతి, కృష్ణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయంలో తెలంగాణ గజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

వ్యక్తి అదృశ్యం

మిడ్జిల్: ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపల్లికి చెందిన ఉమ్మెంతల రాఘవేందర్(45) గురువారం జడ్చర్లలోని ఓ బ్యాంక్‌లో కేవైసీ అప్‌డేట్ చేయించుకుంటానని ఇంటి నుంచి బయలుదేరాడు. తిరిగి రాలేదు. అతడి ఫోన్ సైతం స్విచ్ ఆఫ్ అయింది. దీంతో కుటుంబసభ్యులు బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. శుక్రవారం సాయంత్రం అతడి భార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శివనాగేశ్వర్‌నాయుడు తెలిపారు.

ప్రజలకు సేవకులుగా పనిచేస్తాం


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

స్టేషన్ మహబూబ్‌నగర్: ప్రజలకు సేవకులుగా పనిచేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం మహబూబ్‌నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. జీపీలే అవుట్ సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా లేఅవుట్లు ఏర్పాటు చేసే విధంగా టౌన్‌ప్లానింగ్ సహకారంతో మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. మహబూబ్‌నగర్‌లో పదోతరగతి విద్యార్థులకు ఈనెల 30న డిజిటల్ టెక్స్‌బుక్‌లను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ఎం.సురేందర్‌రెడ్డి, చందుయాదవ్, సురేందర్‌గౌడ్, వెంకటేశ్వరాచారి, పురుషోత్తంగౌడ్, హైదర్‌అలీ, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూనియన్‌తోనే సమస్యల పరిష్కారం

నవాబుపేట: యూనియన్‌గా ఉంటే సమస్యలు పరిష్కారం అవుతాయని అందుకే ఐఎన్‌టీయూసీ హెల్త్ 3194 యూనియన్‌లో చేరాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మల తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో జిల్లా ప్రధానకార్యదర్శి శరభలింగం ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు జయ్‌పాల్, ఉపాధ్యక్షుడు సుధాకర్, ప్రమోద్, మంజుల పాల్గొన్నారు.


సభ్యత్వ నమోదులో రాష్ట్ర నాయకులు

సీఎస్ఆర్ ద్వారా పాఠశాలల అభివృద్ధి


దేశనాయకుల వేషధారణలో ఉన్న విద్యార్థులతో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల టౌన్: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిల్ ద్వారా పరిశ్రమలతో నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి కృషిచేస్తానని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం బాదేపల్లి హైస్కూల్లో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. ఎంఈఓ మంజులాదేవి, హెచ్‌ఎం చంద్రకళ పాల్గొన్నారు.

నేడు సమావేశం

జడ్చర్ల టౌన్: పట్టణంలో శనివారం నియోజకవర్గ ముఖ్యనాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి తెలియజేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డితోపాటు మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. అదేవిధంగా జడ్చర్ల క్రాస్‌రోడ్డు నుంచి బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పంచాయతీ అధికారులదే బాధ్యత

కోయిల్‌కొండ: గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ అధికారులదే బాధ్యత అని అదనపుకలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. శుక్రవారం ఇబ్రహీంనగర్, ఖాజీపూర్, తిర్మలంపల్లి గ్రామాల్లో నర్సరీలు, పల్లెప్రకృతి వనాలు, క్రీడాప్రాంగణాలను అధికారులతో కలిసి సందర్శించారు. జేపీఎస్ క్యాడర్‌లో నాలుగు సంవత్సరాలు పూర్తిచేసుకున్న పంచాయతీ కార్యదర్శుల పనితీరు పరిశీలించారు. డీఆర్‌డీఓ యాదయ్య, ఎంపీడీఓ జయరాములు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి



కోయిల్‌కొండ: ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ ఆది ఆంజనేయస్వామి ఆలయ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, నాయకులు విద్యాసాగర్‌గౌడ్, జి.రవీందర్, నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పదవులు, పార్టీలు శాశ్వతం కాదు



రాజాపూర్: పదవులు, పార్టీలు ముఖ్యం కాదని గ్రామాభివృద్ధి ప్రధాన లక్ష్యమని.. రాజాపూర్‌ను అభివృద్ధి చేసిన సర్పంచ్ కొప్పురిబచ్చిరెడ్డి పేరు చిరస్థాయిగా నిలుస్తుందని ఎంపీపీ సుశీల పేర్కొన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌తో పాటు పాలకవర్గాన్ని అన్ని పార్టీల నాయకులు సన్మానించారు. మరో నాలుగైదు రోజుల్లో సర్పంచ్ పదవి ముగియనున్న నేపథ్యంలో కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నరహరి, గోవర్ధన్‌రెడ్డి, యాదయ్య, రాములు పాల్గొన్నారు.

రాచాలలో సరస్వతిదేవి విగ్రహావిష్కరణ



అడ్డాకుల: మండలంలోని రాచాల జెడ్పీ హైస్కూల్‌లో (2000–2001 పదో తరగతి) పూర్వ విద్యార్థులు సరస్వతిదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక సర్పంచ్ పాశం తిరుపతయ్య యాదవ్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు సవరన్నతో పూర్వ విద్యార్థులు విగ్రహాన్ని ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత, హస్తకళల ప్రదర్శన-విక్రయం

జడ్చర్ల టౌన్: పట్టణంలో స్వదేశీ హ్యాండ్‌క్రాఫ్ట్ సొసైటీ ఆధ్వర్యంలో చేనేత హస్తకళల ప్రదర్శన-విక్రయం ప్రారంభించారు. స్టాల్స్‌ను ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి శుక్రవారం పూజచేసి ప్రారంభించారు. కాగా పోచంపల్లి టై అండ్ డై, నారాయణపేట, గద్వాల, వెంకటగిరి జరీచీరలతోపాటు ఖాదీమెటీరియల్, టెర్రకోట పూలకుండీలు, లెదర్ వస్తువులు, అగర్‌బత్తీలు తదితరాలను ఇక్కడ విక్రయానికి ఉంచారు. ఫిబ్రవరి 9 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

పంచాయతీ పాలకవర్గానికి సన్మానం

గండేడ్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జంగంరెడ్డిపల్లిలో పంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించారు. పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో కార్యదర్శి సుస్మిత ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటుచేశారు. సర్పంచ్ హన్మంతు తదితరులు ఉన్నారు.

మల్లురవిని కలిసిన నాయకులు

భూత్పూర్: ఢిల్లీలోని రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధిగా నియమితులైన డా. మల్లు రవిని హైదరాబాద్‌లోని నివాసంలో రాష్ట్ర సేవదళ్ కార్యదర్శి సంజీవరెడ్డితో పాటు నాయకులు శుక్రవారం మర్యాదక పూర్వకంగా కలిశారు. శనివారం ప్రమాణ స్వీకారం కోసం ఢిల్లీ వెళ్లనున్నారని తెలియజేశారు.